తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, ఆగస్టు 06, 2025 | సంపుటి-1 సంచిక-237 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily



# కాళేశ్వరం అద్భుత కట్టడం

- అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్
- భవిష్యత్తులో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- కక్ష సాధింపులతో రేవంత్ రెడ్డి పాలన
- ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్ వి డైవర్షన్ పాలిటిక్స్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ ఎస్ సత్తా చాటాలి
- ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్
- కాళేశ్వరంపై మాజీ మంత్రి హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించిన బీఆర్ ఎస్ నేతలు

కాళేశ్వరం లాంటి అద్భుతమైన కట్టడం కేవలం కేసీఆర్ వల్లనే సాధ్యమైందని ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ చార్జిలు, పార్టీ ముఖ్య నేతలు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో కాళేశ్వరం ప్రాజెక్టు పైన ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ను మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పార్టీ నాయకులతో వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాళేశ్వరం ఒక పెద్ద ప్రాజెక్టు.. అది కేసీఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని, కాళేశ్వరం నిర్మాణం చేపట్టాకనే రైతులకు సాగునీరు వచ్చిందన్నారు.

- మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, సిరి న్యూస్

2





# ఈ పెట్రోల్ బంకు ఆదర్శంగా నిలవాలి

5

- అమ్మకాలు పెంచుకునే విధంగా ప్రణాళికా దృష్టితో ముందుకెళ్లాలి
- నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి
- అంగన్వాడీ కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఉపాధి అవకాశాలు
- జిల్లావ్యాప్తంగా 7,668 వివిధ యూనిట్లు
- ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత
- అభివృద్ధి బాటలో మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

4

# సైబర్ వలకు చిక్కొద్దు

- ఆన్‌లైన్ బెట్టింగ్స్, సైబర్ నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలి
- ఎస్పీ పరితోష్ పంకజ్
- పటాన్ చెరు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

5

# హత్నూర బీఆర్ఎస్ లో గందరగోళం



## మండల పార్టీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ఒంటెద్దు పోకడలు

- విపక్షం పాత్ర పోషించని వైనం
- వలస వచ్చిన వారికే అందలం
- హత్నూర మండలంలో కార్యకర్తల మనోవేదన
- అధికార పార్టీ కేసులు పెడుతున్నా పట్టింపులేదా?
- హత్నూర మండలంలో పదవుల పాకులాట తప్ప.. కార్యకర్తలను పట్టించుకోరా?
- సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్న కార్యకర్తలు..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం చూపనుందా?

3



నర్సాపూర్ నియోజకవర్గం హత్నూరలో బీఆర్ఎస్ పార్టీ నేతల తీరుపై కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేలా చేసిన కార్యకర్తలు అసంతృప్తికి గురవుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఆ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి వ్యవహారశైలి కారణమని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా హత్నూర మండలంలో కార్యకర్తలను సమన్వయపర్చి ముందుకు తీసుకెళ్లే నాయకత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలు భావిస్తున్నారు.

-హత్నూర, (సిరిన్యూస్)

# కాళేశ్వరం అద్భుత కట్టడం



• బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 5 (సిరి న్యూస్)** కాళేశ్వరం లాంటి అద్భుతమైన కట్టడం కేవలం కేసీఆర్ వల్లనే సాధ్యమైందని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు. హరీష్ రావు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో కాలేశ్వరం ప్రాజెక్టు పైన ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ను మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి,మెదక్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు హేమలత శేఖర్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లు మరియు మెదక్, నర్సాపూర్ పార్టీ నాయకులతో వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. కాలేశ్వరం ఒక పెద్ద ప్రాజెక్టు అది కెసిఆర్ వల్లనే సాధ్యమైందన్నారు.అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని కొనియాడారు. కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని కెసిఆర్ ఈజ్ కెసిఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఏమీ చేయలేరని మండిపడ్డారు.భవిష్యత్తులో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని తెలంగాణ రైతులను, ప్రజలను కాపాడుకుంటామన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పైన మాజీ మంత్రి హరీష్‌రావు పవర్ ప్రజెంటేషన్ చేసిన విధానాన్ని విన్న నాయకులందరూ గ్రామాలలో మండలాలలో పట్టణాలలో మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు వివరించాలన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో కెసిఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నన్ని రోజులు సబ్బండ వర్గాలు సంతోషం గా వున్నారని ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి అనేక కష్టాలు పడుతున్నారన్నారు రైతులకు బిఆర్ఎస్ తో లబ్ది జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి,తాజా మాజీ జెడ్పీ అధ్యక్షురాలు హేమలత శేఖర్ గౌడ్ ,మాజీ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి, మెదక్, రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ లు. మల్లికార్జున్ గౌడ్,పల్లె జితేందర్ గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, హవేలీ ఘనపూర్, శంకరంపేట్ ఆర్, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, పట్లూరి రాజు, సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జయరాజ్, ఆర్ కె శ్రీనివాస్ ,భీమరి కిషోర్, విజయ లక్ష్మి,పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి,జుబేర్ అహ్మద్, కండేల సాయిలు మెదక్, నర్సాపూర్ నియోజకవర్గంలోని ఎంపీపీలు, సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కక్ష సాధింపులతో రేవంత్ రెడి పాలన

• ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (సిరి న్యూస్):** తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు పాయింట్ ప్రజెంటేషన్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎల్ఈడి ద్వారా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే లు భూపాల్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్ వీక్షించారు. అనంతరం వారు మీడియా తో చింతా ప్రభాకర్ మాట్లాడుతూ

రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని చరిత్రలో చూడలేదు. కక్ష సాధింపులతో రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాళేశ్వరంపై వాస్తవాలను మాజీ మంత్రి హరీష్‌రావు రాష్ట్రానికి , దేశానికి కూలంకుషంగా వివరించారు. రేవంత్ రెడ్డి దుశ్చర్య బిఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు తీర్చుకోవడానికి అవస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రారంభం కాకముందే కావాలనే కరెంట్ కట్ చేశారు. ఇంత దుర్మార్గమా కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గం కూడా సంతోషంగా లేరు. గతంలో కెసిఆర్ పాలనలో సంక్షేమం అభివృద్ధి సమపాలనగా జరిగింది. కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలు, డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతోనే రైతులకు ప్రయోజనం అయ్యింది... రైతులకు మంచి చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిందలు వేయాలని తప్పుడు ఆరోపణలు చేస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. తప్పుడు ఆరోపణలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా మాజీ మంత్రి హరీష్‌రావు చాలా ఓపికగా క్యృప్తంగా వివరించారు. కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు ఊరుకోరు అని అన్నారు. కేసీఆర్ మీద కక్ష సాధింపు లో భాగమే కాళేశ్వరం పై కాంగ్రెస్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణలను హరీష్ రావు సవివరంగా చెప్పడం జరిగింది. కాళేశ్వరం కూలిపోయిందని తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ఆరాటపడుతుంది. అదే తప్పుడు ప్రచారాన్ని అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రయోజనం పొందే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై తప్పుడు ఆరోపణలను మాజీ మంత్రి హరీష్ రావు పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంక్షిప్తంగా వివరించారు. కాళేశ్వరం పిల్లర్ కుంగడం పై కాంగ్రెస్ కుట్ర ఉంది. ప్రాజెక్ట్ లు డ్యామేజ్ అయితే వెంటనే మరమ్మతులు చేస్తున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బాధలం చేయాలని చూస్తున్నారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో భవిష్యత్తు లో చంద్రబాబు ప్రధాని కావాలని వార్తలు వస్తుంటే చంద్రబాబుకు ప్రయోజనం చేకూర్చాలని రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తుంది. గోదావరి నీళ్లు ఆంధ్రకు తరలించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుంది. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్

ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రభుత్వాలు అసంతృప్తిగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రేవంత్ రెడ్డి సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది. కాళేశ్వరం పై కాంగ్రెస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నే రైతులకు నీళ్లు అందాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తప్పుడు ఆరోపణలు చేస్తూ కేసీఆర్, హరీష్‌రావు లను బాధలం చేయాలని చూస్తున్నారు. అన్ని అనుమతులు తీసుకోవాలని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారని, ప్రాణహిత చేవెళ్ళకు పర్మిషన్ లేదు. ప్రాజెక్ట్ కట్టకుండా జల యజ్ఞం పేరుతో ధన యజ్ఞం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, హైదరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వి డైవర్షన్ పాలిటిక్స్

• ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్

**సిద్దిపేట టౌన్,ఆగస్టు 5 (సిరి న్యూస్):** తెలంగాణ భవన్ హైదరాబాద్ లో జరిగిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు ఇచ్చిన కాళేశ్వరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని, కాళేశ్వరం నిర్మాణం చేపట్టాకనే రైతులకు సాగునీరు వచ్చిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అర్హులైన వారికి పదకొండు రకాల పెన్షన్ ను పెంచి ఇచ్చారని,కాంగ్రెస్ అధికారంలోకి రెండు ఏండ్లు అయినా ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ సంఘటితమై అన్ని స్థానాలు గెలుపొందాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళేశ్వరం, కేసీఆర్ కుటుంబం పై సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. ఎప్పుడు ఈ ప్రభుత్వం పీడ పోతుందాని ప్రజలు చర్చించుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ సీఎం గా ఉన్నపుడు రాష్ట్రం సుభిక్షంగా ఉందని,రేవంత్ రెడ్డి మాట్లాడిన ప్రతిసారి కేసీఆర్, హరీష్‌రావు లను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో భూముల ధరలు పెరుగుతే, కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పడిపోయాయన్నారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ మాట్లాడుతూ, ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని వాస్తవాలు మాట్లాడుతున్నారని,హరీష్ రావు ప్రజెంటేషన్ తరవాత కాళేశ్వరం ప్రాజెక్టు విలువ తెలిసిందన్నారు. కేసీఆర్ ఎంతో కష్టపడి ఇంటింటికీ త్రాగునీరు,ప్రతి ఎకరానికి సాగునీరు అందించారని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ మట్టి కరిపించాలని పిలుపునిచ్చారు.





# హత్నూర బీఆర్ఎస్‌లో గందరగోళం

- విపక్షం పాత్ర పోషించని వైనం
- వలస వచ్చిన వారికే అందలం
- హత్నూర మండలంలో కార్యకర్తల మనోవేదన
- అధికార పార్టీ కేసులు పెడుతున్నా పట్టింపులేదా?
- హత్నూర మండలంలో పదవుల పాకులాట తప్ప.. కార్యకర్తలను పట్టించుకోరా?
- సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్న కార్యకర్తలు..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం చూపనుందా?



## మండల పార్టీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ఒంటెద్దు పోకడలు

**హత్నూర, ఆగస్టు 5(సిరిన్యూస్):** నర్సాపూర్ నియోజకవర్గం హత్నూరలో బీఆర్ఎస్ పార్టీ నేతల తీరుపై కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేలా చేసిన కార్యకర్తలు అసంతృప్తికి గురవుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఆ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి వ్యవహారశైలి కారణమని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం హత్నూర మండల కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య వాగ్వివాదం జరిగిన విషయం తెలిసిందే. సీఎం ఫ్లెక్సీ చింపివేశాలన్న ఆరోపణతో టిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టించడానికి కాంగ్రెస్ నాయకులు విశ్వప్రయత్నం చేయడం, ప్రెస్ మీట్ పెట్టి ఎమ్మెల్యే సునీత రెడ్డి పై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం జరిగింది. కానీ హత్మర బీఆర్ఎస్ నాయకులు అధికార పార్టీపై విమర్శలు చేయకపోవడంతో సొంత పార్టీ నుండే విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కేవలం కొద్ది మందిని మాత్రమే పిలవడంతో ఓ కార్యకర్త తీవ్రస్థాయిలో ఆయనపై విరుచుకుపడ్డాడు. కేసులకు గురవుతున్న నాయకులను పిలవకుండా కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరిన వ్యక్తులకే ప్రాధాన్యత ఇస్తూ నిజమైన పార్టీ నాయకులు, కార్యకర్తలను విస్మరించడం కరెక్టు కాదని మండిపడ్డాడు. మొదటినుంచి హత్నూర మండలంలో రామచంద్రారెడ్డి ఒంటెద్దు పోకడలకు పోతూ పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీ పరమైన సమాచారాన్ని కూడా ఇవ్వడం లేదని, తనకు నచ్చిన వర్గాన్ని ప్రోత్సహిస్తూ నిజమైన కార్యకర్తలను అణిచివేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా మంగళవారం జరిగిన మీడియా సమావేశానికి ఇదే మండలానికి చెందిన మాజీ చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డిని ఆహ్వానించకపోవడం గమనార్హం. రామచంద్ర రెడ్డి వ్యతిరేక విధానాలను ఎమ్మెల్యే సునీత రెడ్డి దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ పట్టించుకోవడంలేదని మండల పార్టీ కార్యకర్తలు విమర్శిస్తున్నారు. రామచంద్రారెడ్డి ఒంటెద్దు పోకడలపై సొంత పార్టీ నేతలే సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలంటే మండలంలోని నాయకులు కార్యకర్తలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, కానీ రామచంద్రారెడ్డి వ్యవహార శైలితో పార్టీ మనుగడ దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా హత్నూర మండలంలో కార్యకర్తలను సమన్వయపర్చి ముందుకు తీసుకెళ్లే నాయకత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలు భావిస్తున్నారు.

# కెమికల్ పైపులైన్ లీకేజీ






- శ్రేయాన్స్ ల్యాబ్ పరిశ్రమలో తప్పిన పెనుప్రమాదం
- ఎనిమిది మంది కార్మికులకు అస్వస్థత

**మనోహరాబాద్, ఆగస్టు 5 (సిరి న్యూస్):** ఓ పరిశ్రమ ల్యాబ్ లోని కెమికల్ పైపు లీకేజీ కావడంతో పెను ప్రమాదం తప్పింది. కెమికల్ వాసన రావడంతో ఎనిమిది మంది కార్మికులకు ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందిగా మారి అస్వస్థకు గురయ్యారు. తక్షణమే వారిని అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం యాజమాన్యం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం పారిశ్రామిక వాడలో మంగళవారం చోటుచేసుకుంది. పారిశ్రామిక వాడలో ఉన్న శ్రేయాన్స్ ల్యాబ్ పరిశ్రమలో కెమికల్ పైపులైన్ లీకేజీ కావడం వల్ల ఒక్కసారిగా కెమికల్ వాసన వ్యాపించింది. అదే సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులైన ప్రభాకర్, యోగేష్ లతోపాటు 8 మంది కార్మికులకు ఊపిరి పీల్చుకోలేని స్థితిలోకి చేరి ఇబ్బంది పడ్డారు. గమనించిన యాజమాన్యం తక్షణమే వారిని అంబులెన్స్ ద్వారా దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. కెమికల్ పైపులైన్ లీకేజీ అయ్యే సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ఈ ప్రాంత వాసులు తెలిపారు. ఈ కెమికల్ దుర్వాసన వల్ల గత కొంత కాలం నుండి చుట్టుపక్కల ఉన్న చెట్లు సైతం దెబ్బతిన్నాయని, దుర్వాసన చెలరేగడంతో ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఉపాధి అవకాశాలు
- జిల్లావ్యాప్తంగా 7,668 వివిధ యూనిట్లు
- ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత
- అభివృద్ధి బాటలో మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**శంకరంపేట ఆగష్టు 5 (సిరి న్యూస్) :** శంకరంపేట మండల టౌన్, గవ్వలపల్లిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు కింద మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు మంజూరు చేసి ప్రస్తుతం వ్యాపారాన్ని కొనసాగిస్తున్న ఆహార ఉత్పత్తి కేంద్రాలను, ఇతర యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసి మహిళా సాధికారతే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు తెలిపా రు. జిల్లావ్యాప్తంగా వడ్డీ లేని రుణాల కింద 7,668 యూనిట్లు నెలకొల్పడం జరిగిందని, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకం, కింద 150 యూనిట్లు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు నెలకొల్పుకుని వ్యాపార సామ్రాజ్యా న్ని విస్తరించుకొని మహిళలు ఆర్థిక బలోపేతం చెందుతున్నారని కలెక్టర్ వివరించారు. వడ్డీ లేని రుణాల కింద, ఒక లక్ష రూపాయలు నుండి 20 లక్షల వరకు రుణాలు అందించడం జరిగింది అన్నారు, అలాగే పీఎం ఎఫ్ఎంఈ పథకం కింద రెండు లక్షల నుండి 10 లక్షల వరకు రుణాలు అందించగా లబ్ధిదారుడు 70% చెల్లించవలసి ఉంటుందని, 30% సబ్సిడీ తో మంజూరు చేసామని చెప్పారు. మహిళా సంఘ సభ్యులు వ్యాపారంలో మేలుకోలు తెలుసుకొని పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. శంకరంపేట టౌన్ లో నాలుగు ,గవ్వలపల్లిలో రెండు వడ్డీ లేని రుణాల పథకం కింద, పీఎం ఎఫ్ఎంఈ కింద 04 స్వయం సహాయక సంఘ సభ్యులు వివిధ వ్యాపారాల నెలకొల్పి కొనసాగిస్తున్న వాటిని వివిధ యూనిట్లను కలెక్టర్ పరిశీలించి వ్యాపార లావాదేవీలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి సరస్వతి, ఏపీఎం నాగరాజు, డీజీఎం యాదగిరి, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పూర్తిచేయాలి

### త్వరలో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం

## జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట రూరల్ ఆగస్టు 5 (సిరి న్యూస్) :** ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నంగునూరు మండలంలోని నర్మెట్టలో గల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించి,ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫెడ్, రెవెన్యూ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్,ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమం కలదని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. టెంపరరీ హెలిప్యాడ్ నిర్మించాలని, ముండ్రాయి నుండి నంగునూరు వరకు రోడ్డుకు ఇరువైపుల చిన్న చిన్న చెట్ల పొదలను తొలగించి క్లియర్ చేయాలని, ఫ్యాక్టరీ అప్రోచ్ రోడ్డు, ఫ్యాక్టరీ లోపల రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, ఫ్యాక్టరీలో భూమిని చదును చేసి రోడ్డు వెంట మొక్కలను నాటలని, బహిరంగ సభ ఏర్పాటు, వాహనాల పార్కింగ్ ఏర్పాటు, ప్రోటోకాల్ ప్రకారం అతిధుల ఆహ్వానం, స్టేజి డెకరేషన్, స్క్రీన్ లను ఏర్పాటు చేసి ఆయిల్ ఫామ్ రైతుల విజయగాధలు, ఐ విల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పైన వీడియోల ప్రదర్శన,నిరంతర విద్యుత్ సరఫరా,వీఐపీలకు, సభకు వచ్చే రైతులకు వసతులు తదితర అన్ని ఏర్పాట్లను పక్కాగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, ఆయిల్ఫెడ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఫామ్ ఆయిల్ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఎస్ఇ ఎలక్ట్రిసిటీ, ఇఇ పంచాయతీరాజ్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఇ, నంగునూరు తాసిల్దార్ పాల్గొన్నారు.

# దోమలపై సమరం !

- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి
- ప్రతి వార్డులో ఫాగింగ్ నిర్వహించాలి
- డ్రైనేజీలు, ట్యాంకులు శుభ్రపరచాలి
- ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి
- నీటీ నిల్వ ఉండకుండా దోమలు పుట్టకుండా, కుట్టకుండా చర్యలు తీసుకోవాలి
- ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 5 (సిరి న్యూస్) :** జిల్లాలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం నాలుగు రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు మెదక్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా వివిధ వార్డులను సందర్శిస్తూ పాత టైర్లు, గోళాలు, నీరు నిల్వ ఉండు వాటిని పరిశీలించి దగ్గరుండి పారబోయించారు. నిల్వ ఉండు ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెట్టి లార్వాలను ఉత్పత్తి చేసి దోమల సంతతిని పెంపొందించుకొని క్యూలెక్స్, ఎనాపిల్స్, దోమల రూపంలో మలేరియా, డెంగ్యూ విష జ్వరాలతో పాటు ప్రజలకు అంటూ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని దోమల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలు,జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంతో పాటు డ్రైడే యాక్టివిటీస్ నిర్వహించలని తెలిపారు.ముక్యంగా గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, ఎస్ ఎస్ జి మెంబర్లు మరియు మల్టీపర్పస్ వర్కర్లు ఒక టీం గా ఏర్పడి ప్రతి ఇంటి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలోని పరిసరాల్లో గల నీటి తొట్లు ,పాత టైర్లు కొబ్బరి బోండాలు పూలకుండీలు ,ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించవలెనని చెప్పారు. అట్టి నిల్వ ఉన్న నీళ్లలో దోమల లార్వా లేకుండా నీళ్లను తొలగించలన్నారు. పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించి లార్వా లేకుండా అన్ని ఇండ్లు వెళ్లి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చూడలన్నారు అదేవిధంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులు సబ్బుతో చేతులు కడుక్కునే విధంగా ఉపాధ్యయులు అవగాహన కల్పించలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం కేసీఆర్ నగర్ లోని బస్తి దావఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్, లీవ్ లెటర్ లు వెరిఫై చేశారు. రోజుకీ 60 నుండి 80 మధ్యలో పేషంట్ లు వస్తారని స్టాఫ్ నర్సు బాలమణి తెలిపారు. మెడిసిన్ అందుబాటులో ఉందా, సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని పరికరాలు ఉన్నాయా అని ఆరా తీశారు. రిజిస్టర్ లో కంప్లైంట్ రాసి సమయం ఉదయం 9.45 అయిన కూడా డ్యూటీ డాక్టర్ గైర్హాజరుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ ఎచ్ ఓ కీ తెలిపారు. కాలు గాయంతో దవాఖానాకి వచ్చిన రోగితో మాట్లాడుతూ,వైద్యం ఎలా చేస్తున్నారు, డాక్టర్ అందుబాటులో ఉంటారా అని ప్రశ్నించగా వైద్యం బాగానే చేస్తున్నారని,అందుబాటులో ఉంటారని రోగి కలెక్టర్ కి తెలిపారు. ఎలాంటి వ్యాధికైనా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేసుకోవాలని,ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని, తప్పనిసరిగా వాడుకోవాలని సూచించారు.



# ఈ పెట్రోల్ బంకు ఆదర్శంగా నిలవాలి

- **అమ్మకాలు పెంచుకునే విధంగా ప్రణాళికా దృష్టితో ముందుకెళ్లాలి**
- **నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి**
- **జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్‌లో గల మహిళా ప్రాంగణం సమీపంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మంగళవారం సందర్శించి, నిర్వహణ, సేవల నాణ్యతను పరిశీలించారు .డిఆర్డిఏ జిల్లా మహిళా సమైక్య ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఈ బంక్‌ను మహిళలే స్వయంగా నిర్వహిస్తుండడం చాలా గర్వకారణమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు కోటీశ్వరులుగా మారడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం మహిళలకోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల చేతిలో పెట్రోల్ బంక్ నిర్వహణ అన్నది మహిళా సాధికారతకు ఒక మైలురాయి అన్నారు. మహిళలు ఇప్పుడు ఉద్యోగాలకే పరిమితమయ్యే స్థాయిలో కాకుండా, ఉద్యోగాలను సృష్టించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. మహిళల చేతుల్లో ఉన్న ఈ పెట్రోల్ బంకు ఒక ఆదర్శంగా నిలవాలని అన్నారు. పెట్రోల్ బంక్ లో నిర్వహణ సంబంధిత వివిధ అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్, రోజువారి అమ్మకాలు, యూపీఏ ట్రాన్సాక్షన్ వివరాలను పరిశీలించి, ఖచ్చితమైన లెక్కలు ఉండాలని సూచించారు. అలాగే, వినియోగదారులకు అనుకూలంగా స్టాక్ బోర్డు, సిటిజన్ చార్ట్, అత్యవసర నెంబర్లు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు.అమ్మకాలు పెంచుకునే విధంగా ప్రణాళికా బద్దంగా ముందుకెళ్లాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి అని హితవు పలికిన కలెక్టర్, ఖాళీ బాటిల్స్ లలో పెట్రోలు అమ్మకూడదు ఇది చట్ట విరుద్ధం. లీగల్ మెట్రాలజీ శాఖ తరచుగా తనిఖీలు చేసి నాణ్యత, పరిమాణాలను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అలాగే, బంక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మౌలిక అవసరాలను కల్పించాలన్నారు.ఈ సందర్భముగా కలెక్టర్, పెట్రోలు పోసుకోవడానికి వచ్చిన వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు మహిళలు నడుపుతున్న బంక్‌లో సురక్షితంగా, వేగంగా సేవలు అందుతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఏ సూర్యారావు , ఏ పి ఎం లు సంబంధిత అధికారులు, జిల్లా మహిళా సమైక్య ప్రతినిధులు, బంక్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలి

పిల్లలందరినీ ప్రీ ప్రైమరీ విద్య కోసం అంగన్వాడి కేంద్రాల్లో చేర్చాలి. తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ప్రీ ప్రైమరీ విద్యపై అవగాహన కల్పించాలి. అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ బోధనా విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల లో చేర్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. ఎవరు కూడా ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్చకుండా అంగన్వాడి కేంద్రాల్లోనే చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు మెరుగైన ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడి కేంద్రాల్లోనే లభిస్తుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే అంగన్వాడీ కేంద్రాలకు తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు పిల్లలకు ఇచ్చే ఆహారం మెనూ ప్రకారం ఉండాలన్నారు ప్రతి చిన్నారికి అవసరమైన పోషకాహారం అందించాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బంది పై ఉందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్య బోధనలు బోధన ప్రమాణాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని పిల్లల అభివృద్ధి పై అసెస్మెంట్ కార్డులలో విద్యార్థుల ప్రగతిని నమోదు చేయాలని చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, అంగన్వాడి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ వలకు చిక్కొద్దు

- **ఆన్‌లైన్ బెట్టింగ్స్, సైబర్ నేరాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**
- **ఎస్పీ పరితోష్ పంకజ్**
- **పటాన్ చెరు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**
- **పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** పటాన్ చెరు పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా రికార్డుల మెయింటెనెన్స్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డ్స్ ను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి సందేహాలున్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు. ఆస్తి సంభందిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్ గా గుర్తించి, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను అందించుకోవాలని సూచించారు. జిల్లాలో పటాన్ చెర్వు సబ్-డివిజన్ ఏరియాలో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, సైబర్ నేరాల నివారణ గురించి ప్రజలలో విధ్యా సంస్థలాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళ పన్నిన వలలో చిక్కుతున్నారని, ఈస్సీ మనీ అనేది సైబర్ నేరగాళ్ల పన్నాగం అని గుర్తించాలని యువతకు సూచించారు. నేరాల నియంత్రణ, జరిగిన నేరాలను ఛేధించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ధాబాలు, పెట్రోల్ పంపులు, విధ్యా సంస్థలు, షాప్స్ లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ కు వచ్చిన ఫిర్యాది దారులతో స్వయంగా మాట్లాడుతూ.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పటాన్ చెర్వు పోలీసులు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. పోలీసు శాఖ మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి పోలీసు శాఖ పని తీరుపై ప్రజల అభిప్రాయం చాలా అవసరం అని అన్నారు.







# నెరవేరుతున్న సొంతింటి కల

- సంతోషం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

**చేగుంట ఆగష్టు 5 (సిరి న్యూస్):** పేదోడి సొంతింటి కల,నెరవేరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, చందాయిపేటలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను తాజా మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ పరిశీలించారు, చందాయ్ పేటలో నిర్మిస్తున్న 30 మంది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ ఆమె లబ్ధిదారులకు సూచించారు, ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదోడి సొంతింటి,కల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నెరవేరుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదోడికి ఇందిరమ్మ ఇండ్లు రావడం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, సీఎం రేవంత్ రెడ్డి, పేదోడి సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు, చందాయి పేట గ్రామానికి 30 ఇండ్లు మంజూరు కావడంతో మంజూరు చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ తో పాటు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, మొహమ్మద్ మోజిల్, శివరాజయ్య కాంగ్రెస్ నాయకులు ఆకుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకానికి
# దరఖాస్తు చేసుకోండి

- బీజేపీ జిల్లా నాయకులు బ్రహ్మం



**అల్లాదుర్గం. ఆగస్టు 5 (సిరి న్యూస్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం పథకమైన ( ఎన్ ఎఫ్ బి ఎస్) నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంకు అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలని బీజెపి జిల్లా నాయకులు బ్రహ్మం కోరారు. సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ 60 సంవత్సరాల లోపు కుటుంబ పెద్ద మరణిస్తే ఆయా స్థానిక గ్రామపంచాయతీలో కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వం 20000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, కార్యకర్తలు వారికి సహాయం చేయాలని కోరారు.

## మద్దూరి లక్ష్మీ కుటుంబానికి ఆర్థిక సహాయం

- శివంపేట్ పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి



**శివంపేట్ ఆగస్టు 5 (సిరి న్యూస్) :** శివంపేట్ మండల్ ఉసిరిక పల్లి (కొట్టాల) గ్రామానికి చెందిన మద్దూరి శ్రీశైలం వారి తల్లి మద్దూరి లక్ష్మీ మరణించడం జరిగింది గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి పరామర్శించి సొంత నిధులతో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ వేణుగోపాలరెడ్డి, శేఖర్ గౌడ్, సత్యగౌడ్, లక్ష్మి నారాయణ, బిక్షపతి గౌడ్,చంద్ర శేఖర్ గౌడ్, రాంచేందర్ గౌడ్ ప్రవీణ్,దుర్గ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు..



## వెటర్నటీ హాస్పిటల్లో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** మండలంలోని వెటర్నరీ హాస్పిటల్ ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రిలోని రికార్డులను, అందుబాటులో ఉన్న మందులను పరిశీలించా రు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధు లు ప్రబల కుండా అన్ని రకాల మందులు అందు బాటులో చూసుకోవాలని డాక్టర్ గీతా మా లికకు పలు సూచనలు చేశారు.

## బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు



**చేగుంట ఆగస్ట్ 5 (సిరి న్యూస్):** చేగుంట పోలీస్ స్టేషన్ పరిధి లోని, మాసాయిపేట మండల్, రామంతపూర్ గ్రామ సమీపంలో గల, సోనీ ఇంటర్నేషనల్ దాబా, జాతీయ రహదారి 44, దగర మేడ్చల్ పట్టణానికి చెందిన దీపక్ (30), మేడ్చల్ కు తిరుగు ప్రయాణంలో, రామంతపూర్ దగ్గర బైకు అదుపు తప్పడంతో, తీవ్ర గాయాలయ్యాయి, విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, తీవ్ర గాయాలైన వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు, అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో
# రైతులకు అధిక లాభాలు

- మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ



**పెద్ద శంకరంపేట ఆగస్టు 5 (సిరి న్యూస్) :** రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ముగ్గు చూపాలని పెద్ద శంకరంపేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ అన్నారు ముత్తులూరు గ్రామంలో 12.32 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటస్ బాబుకు రైతుల నుంచి ఒప్పందం చేసుకొని చెట్లకు డిడి అమౌంట్ సేకరించినట్లు తెలిపారు...ఈ సందర్భంగా రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై తగు సూచనలు ఇస్తూ....నూనె పంటల సాగులో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారాలు తెలుసుకోవడానికి, మీరు కొన్ని పద్ధతులను పాటించవచ్చు. భూమిని చదును చేయడం, విత్తన ఎంపిక, సరైన ఎరువులు వాడడం, నీటి యాజమాన్యం, కలుపు నివారణ మరియు తెగుళ్ళను నియంత్రించడం వంటివి ముఖ్యమైనవి...నూనె పంటల

**సాగులో ఎదురయ్యే సమస్యలు, పరిష్కారాలు:**

భూమి తయారీ:నూనె పంటల సాగుకు ముందు భూమిని బాగా దున్ని చదును చేయాలి. దీనివల్ల విత్తనాలు సమానంగా పడతాయి మరియు నీరు నిలవకుండా ఉంటుంది. విత్తన ఎంపిక:అధిక దిగుబడినిచ్చే మరియు తెగుళ్ళను తట్టుకునే రకాలను ఎంచుకోవడం ముఖ్యం. ఎరువుల యాజమాన్యం: సరైన మోతాదులో సరైన సమయంలో ఎరువులు వేయాలి. నత్రజని, భాస్వరం, పొటాషియం మరియు గంధకం వంటి పోషకాలు అవసరమైన పరిమాణంలో అందేలా చూసుకోవాలి. నీటి యాజమాన్యం:భూమిలో తగినంత తేమ ఉండేలా చూడాలి. అవసరమైనప్పుడు నీటి తడులు అందించాలి. నీటి ఎద్దడి లేదా ఎక్కువ నీరు పెట్టడం పంటకు హానికరం. కలుపు మొక్కలు పంట ఎదుగుదలను అడ్డుకుంటాయి. కాబట్టి, కలుపును ఎప్పటికప్పుడు తీసివేయాలి లేదా కలుపు మందులను వాడాలి.. తెగుళ్ళ బారిన పడిన పంటను కాపాడుకోవడానికి సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలి. పురుగు మందులను వాడేటప్పుడు, వాటి మోతాదు వినియోగ విధానాన్ని సరైన పద్ధతిలో పాటించాలి. నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడం చాలా ముఖ్యం. సేంద్రియ ఎరువులను వాడడం పంట మార్పిడి చేయడం వంటి పద్ధతుల ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలను ఎన్నుకోవడం యాజమాన్య పద్ధతులను పాటించడం అవసరం. వ్యవసాయ శాఖ నుండి సలహాలు, సూచనలు పొందడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చు.. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ.. ఏ ఈ ఓ నాగం కృష్ణ లీవ్ ఫామ్ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్. రాగం సిద్దేశ్వర. శ్రీనివాస్

## కార్యదర్శి జన్మదిన వేడుకలు




**నార్సింగి, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి రాచర్ల నరేందర్ జన్మదిన వేడుకలను మంగళవారం నార్సింగి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. కేక్ కోసిన అనంతరం నరేందర్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నరేందర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి కోరుకున్నారు. తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జర్నలిస్టులు అందరికి నరేందర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ సంస్థ బలోపేతానికి కృషి చేస్తూనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్, ఉపాధ్యక్షుడు అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సలీం షేక్, కోశాధికారి అరుణ్ కుమార్ యాదవ్, జిల్లా కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



**చిన్నశంకరంపేట ఆగస్టు 5 (సిరి న్యూస్) :** బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త వంజరి రాజు రాణి కుమారుడు శ్రీకాంత్ వివాహానికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతుబంధు మాజీ అధ్యక్షుడు కొల్కూరి లక్ష్మారెడ్డి, చందంపేట మాజీ సర్పంచ్ తాటికొండ శ్రీలత స్వామిరాజ్, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ యాదగిరి, నాయకులు లాలునాయక్ అత్తిలి నాగరాజ్ తదితరులు ఉన్నారు.

# "ఫల హారిణి"మాతగా మెదక్ ఎల్లమ్మ



**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 5 (సిరి న్యూస్) :** శ్రావణమాసం పురస్కరించుకొని మెదక్ పసుపులేరు రోడ్డున వెలసిన రేణుక ఎల్లమ్మ మంగళవారం ఫలహారిణి మాతగా దర్శనమిచ్చింది. ప్రతి ఏటా శ్రావణమాసంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం ప్రత్యేక అలంకరణలతో పూజిస్తారు. భక్తుల కోరికలు తీరుస్తూ..కొంగుబంగారంగా వెలసిన అమ్మ వారిని భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ మొక్కలు తీర్చుకున్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు విద్యాధర్ గౌడ్ భక్తులు గౌడ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం పై సమావేశం



**నార్సింగి, ఆగష్టు 5 (సిరి న్యూస్) :** కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు రోజులు నిర్వహించనున్న ప్రత్యేక పరిశుధ్య కార్యక్రమ నిర్వహణకు నార్సింగి పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగభూషణం పంచాయితీ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో ఈఓ మాట్లాడుతూ ప్రత్యేక శ్రద్ తో ప్రతి ఒక్కరు డ్రై డే నిర్వహించాలని అన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు, ఎస్.హెచ్.జీ సభ్యుల తో పాటు మల్టీపర్పస్ కార్మికులు ఒక టీమ్ గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించాలని అన్నారు. ఇండ్ల పరిసరాలలో గల నీటి తొట్లు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పూల కుండీలు, ప్లాస్టిక్ బకెట్లు తదితర వాటిని పరిశీలించాలని, అలా నిల్వ ఉన్న నీళ్లలో దోమల లార్వా లేకుండా నిలువ ఉన్న నీటిని ఖాళీ చేయాలని అన్నారు. ప్రజలు, పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత, పరిసర ప్రాంత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పీ కరుణశ్రీ, పీహెచ్ఎన్ రేణుక, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

• జిల్లా అధ్యక్షుడు వోల్దాస్ మల్లేశం గౌడ్

**కొల్చారం ఆగష్టు (5 సిరి న్యూస్) :** కొల్చారం బిజెపి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త అహర్నిశలుగా కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు వోల్దాస్ మల్లేశం గౌడ్ తెలిపారు మంగళవారం కొల్చారం మండల పరిధిలోని వర్గం గ్రామంలో మహా సంపర్కు అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి డోర్ స్టిక్కర్లు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు అలాగే ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికులుగా పనిచేస్తే రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారం కోసం అహర కృషి చేస్తున్నన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు హరీష్ పటేల్ నాయకులు వెంకట్ ప్రకాష్ సురేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు..



# చర్యలు తీసుకోవాలి

ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా

• ప్రత్యేక అధికారి నీలిమ



**నార్సింగి, ఆగస్టు 5 (సిరి న్యూస్):** కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి 8 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, కార్యక్రమ మండల ప్రత్యేక అధికారి నీలిమ అన్నారు. కార్యక్రమ తొలి రోజులో భాగంగా నార్సింగి, పెద్ద తాండాలలో సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి నీలిమ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిలువ ఉన్న నీరు వల్ల దోమల ఉత్పత్తి జరిగి డెంగీ, మలేరియా, డయేరియా లాంటి రోగాలు ప్రబలుతాయని జాగ్రత్త అవసరం అని అన్నారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు. భోజనానికి ముందు చేతులను మంచిగా శుభ్రపరుచుకోవాలని, చేతులు కడిగే చోట, మురుగుదొడ్లు, పాఠశాల ఆవరణలో మురుగు, వర్షపు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ ఆనంద్, ఎంపీఓ షేక్ సయీద్, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, ఈఓ నాగభూషణం, పంచాయితీ కార్యదర్శి వినోద్, ఎం.ఎల్.హెచ్.పీ కరుణశ్రీ, పీ హెచ్ ఎన్ రేణుక, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

• ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవ చేయడం సంతృప్తి

• ఎస్సై పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే

**కొల్చారం ఆగష్టు 5 (సిరిన్యూస్) :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు మంగళవారం మండల కేంద్రమైన కొలవిమాట్లపకొల్ మొహమ్మద్ గౌస్ పదవీ విమాట్లపకొల్చ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లప కొల్చా సంవత్సరాల పాటు ప్రజల మధ్య ఉంటూ పకొల్చార చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్సైగా విధుల్లో పాలు పాలుపంచుకుని ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల సమస్యలు తీరుస్తూ వచ్చిన ఎస్సై గౌస్ ఎలాంటి అక్రమాలకు తవ్వు లేకుండా విధులు నిర్వహించారని తెలిపారు ముఖ్యంగా చిలిపి చెడు కొల్చారం మండలంలో ఎస్సైగా విధుల్లో ఉన్నప్పుడు రాజకీయాలకతీతంగా అందరితో మమేకమై సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు సాగాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్ సిఐ రాజశేఖర్ పార్టీరెడ్డి మండల నాయకులు మల్లేశం గౌడ్ హరీష్ సంతోష్ నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గజిని తోపాటు పలువురు పాల్గొన్నారు..

# గుమ్మడిదలలో నిత్యం రోడ్డుపై అడ్డా కూలీల నిరీక్షణ

- ప్రమాదమని తెలిసినా తప్పని తిప్పలు
- ఉదయం సమయంలో ట్రాఫిక్ జామ్
- పట్టింపు లేని సంబంధిత అధికారులు

**గుమ్మడిదల, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** రోజువారి కూలి పనికి వచ్చే కూలీలు రోడ్డుపై పనుల కోసం ఆరాటపడుతున్నారు కానీ దాని వెంబడి ప్రమాదం ఉంటుందన్న విషయాన్ని మర్చిపోతున్నారు. పురపాలక సంఘం గుమ్మడిదల చుట్టుపక్కల ప్రాంతంలో వ్యవసాయ పనులను చేయుటకు గాను కొల్చారం కౌడిపల్లి నర్సాపూర్ వెల్దుర్తి తదితర మండలాల నుండి ఉదయం రావడం జరుగుతుంది. ఈ కూలి పనికి వచ్చే వారంతా బస్టాండ్ వద్ద జాతీయ రహదారి పై నిలబడి పనుల కోసం వేచి చూస్తున్నారు. ఉదయం సమయం కావడంతో వివిధ పనుల కోసం పోయే వారి రద్దీ ఎక్కువగా ఉండటం వలన ఆ ప్రాంతంలో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూలీ పనికి వచ్చే వారంతా రోడ్డుపై నిలబడి పనుల కోసం ఎవరు పిలుస్తారని ఎదురుచూస్తూ ఉండటం వలన ఎదుట నుండి వచ్చే వాహనాలను సైతం చూడకుండా రోడ్డు దాటుతున్నారు. తరచూ చిన్న చిన్న ప్రమాదాలు నిత్యం చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఆ సమయంలో వాహనాలకు తీవ్ర అంతరాయం ఎదురవుతుంది ఈ విషయమై మున్సిపల్ శాఖ అధికారులు గానీ పోలీస్ శాఖ అధికారులు గానీ తగు చర్యలు తీసుకొని రోడ్డుపై కూలీ పనులకు వచ్చే అడ్డా కూలీలను రోడ్డుపై ఉండకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. తమ స్వంత గ్రామాలలో తగినంత పనులు లేకపోవడం మూలాన బతుకుదెరువు కోసం కూలీ పనుల కోసం రావడం జరుగుతుందని వ్యవసాయ కూలీలు తెలిపారు ద్విచక్ర వాహనం అక్కడ వచ్చి ఆగింది అంటే చాలు పదుల సంఖ్యలో అతని చుట్టూ ముట్టి తాము వస్తాము అంటూ పోటీపడి ప్రాధేయ పడుతున్నారు. ఇలా నిత్యం కొనసాగుతూనే ఉంది. సాయంత్రం పనులు ముగించుకొని తమ ఇండ్లకు పోయే సమయంలో బస్సులు జనాన్ని చూసి ఆపకుండా వెళ్ళిపోతున్నారని వ్యవసాయ కూలీలు తెలిపారు

**ప్రతి ఉదయం బస్టాండ్ వద్ద రద్దీ**

ప్రతి రోజు ఉదయం గుమ్మడిదల బస్టాండ్ ప్రాంతంలో రద్దీ పెరగడం మూలాన వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఉదయం సమయంలో కూలి పనులకు వచ్చే కూలీలు అదే సమయంలో పనుల నిమిత్తం పోయే కార్మికులు, చదువుల నిమిత్తం పోయి విద్యార్థులు ఆ ప్రాంతానికి చేరుకోవడం మూలాన బస్టాండ్ ప్రాంతం తీవ్ర రద్దీతో నెలకొని ఉంటుంది. అందరూ రోడ్డుపై రావడం మూలాన వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రమాదవశాత్తు వాహనాలకు ఏదైనా ఇబ్బంది ఏర్పడిన సమయంలో భారీ ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి ఈ విషయంలో సంబంధిత పోలీస్ శాఖ అధికారులు గాని మున్సిపల్ శాఖ అధికారులు కానీ తగు చర్యలు తీసుకొని రోడ్డుపై ఉన్న రద్దీని తగ్గించాలని వాహనదారులు కోరుతున్నారు. జనమంతా బస్టాండ్ ప్రాంతంలో కనిపించడం మూలాన బస్సులు సైతం బస్టాండ్ వద్ద నిలపడం లేదు అని విద్యార్థులు వాపోతున్నారు.








## ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న చౌకీమఠం

సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం, చౌకి మఠం,జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ లో శ్రీమద్ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 డా. చంద్రశేఖర శివాచార్య మహా స్వామి వారి శ్రావణమాస ధర్మ ప్రచార, అనుస్థాన, కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జగద్గురువుల వారిని పూర్ణ కుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతం పలికి సభ కమస్థలి వరకు వేద మంత్రో చరణ నడుమ పూజా తీసుకువెళ్లడం జరిగింది. జగద్గురువులు మంగళ ఆశీస్సులు అందిస్తూ శ్రావణమాసంలో ఆధ్యాత్మికమైనటువంటి చింతనతో గురువులు చెప్పేటటువంటి ఉపదేశాలు, కార్మిక సందేశాలు వినడం ఎంతో శుభకరమని, దీని వలన భక్తుల లోపట దైవచింతన పెరుగుతుందన్నారు.. ఈరోజు కార్యక్రమంలో శివాచార్యులు ష.బ్ర.108 శ్రీ శ్రీ శ్రీ వీరేశ్వర శివాచార్య మహాస్వామి ధనసిరీ పాల్గొని శ్రావణమాస ప్రాముఖ్యతను గురు యొక్క విశిష్టతను భక్తులకు తెలియజేశారు. మరొకరు సదాశివపేట వాస్తవ్యులు మడుపతి సంగమేశ్వర స్వామి సిద్ధాంత శిఖామణి లోని శ్లోకాలను పద్యరూపంలో లిఖించి జగద్గురువుల ముందు గాణం చేశారు. జగద్గురు పాద పూజ సేవలో ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథంభవాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ష.బ్ర.108 శ్రీ గురు సిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వామి, ష.బ్ర 108 శ్రీ జ్ఞాన సిద్ధ ఓంకార్ శివాచార్య మహా స్వామి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చీలమల్లన్న, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, కోశాధికారి పులిమామిడి వీరేశం, కోవూరు విజయకుమార్, గంతల బసవరాజు, సి.హెచ్ రాములు, అర్చకులు మల్లికార్జున స్వామి జగద్గిరిగుట్ట, మహేష్ స్వామి సదాశివపేట, రాచన్న స్వామి ,విజయ స్వామి సమాజ సభ్యులు, భక్తులు పాల్గొని జగద్గురువుల దర్శనం చేసుకుని మహా ప్రసాదం స్వీకరించినట్లు సమాజ సభ్యులు తెలియజేశారు.

## మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ ఆగస్టు 5 (సిరి న్యూస్) :** నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని కిష్టపూర్ గ్రామ శివారులో గల నల్లవాగు ప్రాజెక్ట్ దిగువన ఉన్న కుడి కాలువ మరమత్తు పూడిక తీత పనులను పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం కుడీ కాలువ ద్వారా పంటలు పండించుకుంటున్న రైతులు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ కాలువ గురించి పట్టించుకున్న నాయకుడే లేడని కనీసం ఇటువైపు కన్నెత్తి చూడలేదని రైతులు ఎమ్మెల్యే తో అన్నారు. కాలువను కనీసం పూడిక కూడా తీయలేకుండా పనికి రాకుండా పొవడానికి కారణం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నని రైతులు ఆరోపించారు. గతంలో వారు పూడీక తీసినట్టు పిచ్చి మొక్కలను నరికినట్టు కాలువను శుభ్రం చేసినట్టు తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేయించి కాలువలపై పనిచేయకుండా బిల్లులను మాత్రం కాజేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో బిల్లులనుచేయని పనులను కూడా చేసినట్టు రికార్డులు చూయించి బిల్లులు తీసుకున్నారన్నారు.గతంలో స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి, ఉన్నప్పుడు ఈ కాలువలను మరమ్మత్తు చేయించి నీటి ప్రవాహాన్ని వేగవంతం చేయించారు మళ్లీ మీరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే ఈ కాలువ మరమ్మత్తు జరుగుతున్నాయని రైతులు ఎమ్మెల్యే తో తెలిపారు. కల్హేర్ మండల రైతుల పట్ల ఇంత ప్రేమ చూపిస్తూ అన్ని విధాలు అండగా ఉంటున్న మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటామని రైతులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, వినోద్ పాటిల్, మల్డొడ్డి తుకారం, కృష్ణ ముదిరాజ్, మల్డొడ్డి విట్టల్, నరసయ్య, నాగయ్య,బిందాస్, కల్హేర్ మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.








# అన్ని వసతులు కల్పిస్తాం

• జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణం గాంధీ నగర్ గ్రామ శివారులోగల పాలిటెక్నిక్ కళాశాల మొదటి అంతస్తులో కొనసాగుతున్న శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,అడ్మిషన్ మాత్రం పోకుండా చూడాలని, అలాగే బాలుర, బాలికలకు వేరుగా తాత్కాలిక హాస్టల్ వసతి కొరకు అన్వేషణ చెయ్యాలని తహసిల్దార్ కి తెలిపారు. 250 పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు,ఇంజనీర్ విద్యార్థులకు సరిపడా నీటి కొరత రాకుండా చూసుకోవాలని, మిషన్ భగీరథ డిఈ తో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ఐఓసి రోడ్ నుండి కళాశాల ప్రాంగణం వరకు సీసీ రోడ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ అధికారులు కొలతలు వేసి,ఎస్టిమేట్ వెయ్యాలని తెలిపారు. కళాశాల ప్రాంగణం మొత్తం చెట్ల పొదలు తొలగించి శుభ్రం చేయించాలని డిపిఓ కి ఫోన్ ద్వారా తెలిపారు. హుస్నాబాద్ పట్టణం నుండి కళాశాల వరకు ఉదయం, సాయంత్ర వేళల్లో బస్సు సౌకర్యం కల్పిస్తానని,అడ్మిషన్ పొందిన విద్యార్థులకు చదువు,మౌలిక వసతులు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీదేవి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్,ప్రొఫెసర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య



**శివంపేట్ ఆగష్టు 5 ( సిరి న్యూస్) :** కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చండీ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సిద్దిపేట జిల్లా ఎలకంటి గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాణి ని శివ్వంపేట మండల పరిధిలోని చండి గ్రామానికి చెందిన కుమ్మరి దాచారం సతీష్ కు ఇచ్చి ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. సాఫీగా సాగిన సంసార జీవితంలో అత్తాకోడళ్ల మధ్య వంట విషయంలో చిన్న చిన్న గొడవలు జరిగాయి. దీంతో మనస్థాపానికి గురైన నాగరాణి (23) ఇంట్లో దూలనికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసుకున్న మృతురాలి కుటుంబీకులు, బంధువులు వాహనాలలో చండి గ్రామానికి చేరుకొని అత్తవారింటిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో టీవీ, కారు రేకులు పలు వస్తువులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దాడికి దిగడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతురాలి భర్త, అత్త కుటుంబ సభ్యులు పరారి లో ఉన్నారు. విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, వెల్దుర్తి ఎస్ఐ రాజు ఏఎస్ ఐ సాయిలు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు సుమారు 30 మంది వరకు అక్కడికి చేరుకొని, నాగరాణి బంధువులను సముదాయిస్తూ, శాంతిభద్రతలను పర్యవేక్షించారు. మృతురాలికి ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు

# వర్షాలు కురువాలంటూ శివాలయంలో ప్రత్యేక పూజలు

**గుమ్మడిదల, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలంటూ శివాలయంలో శివలింగం మునిగే వరకు నీళ్లు పోసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో గ్రామ పురోహితులు గురుమంచి దీప్తి రామ చర్మ ఆధ్వర్యంలో శంకర్ భగవాన్ శివాలయంలో వానలు కురవాలని రైతులు సుఖశాంతులతో ఉండాలని ఆలయంలో శివలింగం మునిగే వరకు గ్రామస్తుల చేత నీళ్లు పోహించారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న సరైన వర్షాలు కురవకపోవడం మూలాన మంచినీటి ఎద్దడితోపాటు పంటలు సాగుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని శివాలయంలో శివలింగం మునిగే వరకు




నీళ్లను పోసి, ప్రత్యేక పూజలు నిర్వహించామని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## కల్మషం లేనిది.. కష్టాల్లో తోడుగా

# నిలిచేదే నిజమైన స్నేహం

• ఆర్థిక సాయం అందజేసి నిరూపించిన స్నేహితులు



**శివంపేట్ ఆగష్టు 5 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని బిజిలి పూర్ గ్రామానికి చెందిన నరేష్ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని స్నేహితులు తెలుసుకొని.2002-2003, పదవ తరగతి స్నేహితులు అందరూ కలిసి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యం తెలిపి మేమున్నామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం ఆ కుటుంబానికి 31,000 వేలు రూపాయలు అందజేశారు. అందజేసిన వారిలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, కందికొండ అశోక్, సురేందర్ యాదవ్, జనార్దన్ రెడ్డి, వెంకటేష్ ,చంద్రశేఖర్, శ్రీనివాస్ యాదగిరి సలీం తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు.

# వాహనాల తనిఖీలు నిర్వహించిన ఎస్సై




**శంకరంపేట ఆగష్టు 5 (సిరి న్యూస్) :** మండలంలోని చేగుంటమెదక్ రహదారి పైన స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ వాహనాల ఆకస్మిక తనిఖీలు నిర్వాంచాడు డ్రింక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేశారు, అనంతరం ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకూడదు అలా నడపడం వలన మనం ప్రమాదానికి గురి కావడం కానీ ఎదుటి వారికి ప్రమాదం జరగడం జరుగుతుందని అన్నారు ఒకవేళ మద్యం సేవించి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొని వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని అలాగే జరిమానాలు విధించడం తో పాటు జైలు శిక్ష కూడా వెయడం జరుగుతుందని తెలిపారు.

# విద్యుత్ షాకుతో మహిళ మృతి



**దౌల్తాబాద్, ఆగస్ట్ 5 (సిరి న్యూస్) :** మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాకుతో మహిళ మృతి చెందింది.ఈ సంఘటన మండలంలోని పోసాన్ పల్లి గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన అబ్రమైన పున్నవ్వ (51) తన ఇంటి వద్ద లైట్ స్విచ్ వేసే ప్రయత్నంలో ఊహించని ప్రమాదం చోటుచేసుకుంది.వైర్లు తేలి ఉండటంతో ఆమెకు తీవ్ర విద్యుత్ షాక్ తగలడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఓ కుమార్తె ఉన్నారు.

# జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలు తొలగించొద్దు



- కలెక్టర్ పీ.ప్రావీణ్యకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (సిరి న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం దురదృష్టకరం, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలు తొలగించవద్దని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి లు వినతి పత్రం అందజేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో 02 జూన్ 2015 నాడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని అప్పటి మంత్రి తన్నీరు హరీష్‌రావు , ఎమ్మెల్యేగా చింత ప్రభాకర్, అప్పటి కలెక్టర్ రాహుల్ బొజ్జా ,అప్పటి అందోల్ ఎమ్మెల్యే బాబు మోహన్, అప్పటి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అందరూ కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించ రించని మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చి రెడ్డి అన్నారు. ఈ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని విమర్శిం చారు. ఇది కాంగ్రెస్ వారి కుసంస్కారానికి నిదర్శ నం అని పేర్కొన్నారు. 2001లో కేసీఆర్ ఉద్యమ ప్రారంభం తర్వాత తెలుగు తల్లి సెంటిమెంట్, ఆంధ్ర పాలకులు ప్రస్తా వించేవారు.ఎవరి తల్లి తెలుగు తల్లి..అంటూ కేసీఆర్ అడిగేవారన్నారు. ఉద్యమ సమయం లో బీఎస్ రాములు తెలంగాణ తల్లికి రూపాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాలు తొలగించడాం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బుచ్చిరెడ్డి అన్నారు. మూడు సంవత్సరాల కాలంలో మళ్ళీ వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వంమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, జీవి శ్రీనివాస్, వీరేశం, ముభిన్, విఠల్ తదితరులు ఉన్నారు.

# బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలి

- అనుమతులు లేని వైద్య సంస్థలకు షోకాజ్ నోటీసులు
- అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం
- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** జిల్లాలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ అధ్యక్షతన బయో మెడికల్ లిస్ట్ మేనేజ్మెంట్ 2016 అమలుపై జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వా సుపత్రులు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ హాస్పటల్ ల నుండి బయో మెడికల్ వర్థాల సేకరణ, వ్యర్థాల నిర్వీర్యం పనులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆరోగ్య సంరక్షణ సంస్థలు (హాస్పిటల్ లు, ల్యాబ్లు, క్లినిక్) ఇలాంటి అనుమతులు పొందకుండా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తే సంబంధిత సంస్థలను మూసివేయ డానికి బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ 2016 చట్టం ప్రకారం ఆదేశాలు జారీ చేయాలని అధికారులను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలు పాటించకపోవడం తమ దృష్టికి వచ్చిందని అదనపు కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ హాస్పటల్ లకు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ 2016 చట్టం పై మొదటగా రెండు వారాల పాటు అవగాహన కార్యక్రమాలు, డిఎం అండ్ హెచ్ ఓ, ఈ ఈ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు కలిసి నిర్వహిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి అవసరమైన అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి హెల్త్ కేర్ సెంటర్‌తో ఫాలో అప్ చేయాలని ఈ ఈ, పిసీబీ అధికారులకు సూచించారు. హెల్త్ కేర్ ఫెసిలిటీస్ లు, కామన్ బయో-మెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ఫెసిలిటీస్ తో సమన్వయము కలిగి ఉండాలని, వ్యర్థాల నిర్వహణలో విధివిధానాలను పాటించాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అన్ని ఆరోగ్య సంస్థలు తమ బాధ్యతను గుర్తించుకొని ఇబ్బందులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. బయో మెడికల్ విర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యానికీ ముప్పుగా మారుతుంది అని అందువల్ల హెల్త్ కేర్ ఫెసిలిటీ సంస్థలు పాటించాలన్నారు . అందుకు అనుగుణంగా అన్ని అనుమతులు తీసుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్విరాన్మెంటల్ రీజినల్ ఇంజనీర్ గీత సఫారీ, జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ నాగ నిర్మల, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ పద్మ, ప్రైవేట్ హాస్పిటల్ ప్రతినిధి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఇంజినీర్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బోదకాల వ్యాధి నివారించడంలో ప్రతిఒక్కరి పాత్ర అవసరం

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్



**గుమ్మడిదల, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** ఫైలేరియా నివారిణే లక్ష్యంగా అందరూ సమిష్టి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జాతీయ ఫైలేరియా నిర్మాణంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని గుమ్మడిదలతో పాటు కానుకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది మరియు వాలంటీర్లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 25వ తేదీ వరకు రెండు సంవత్సరాల పైబడిన వారందరికీ డీఈసి, ఏడాది పైబడిన వారందరికీ ఆల్బెండాజోల్ మాత్రలు విధిగా వేసుకోవాలన్నారు. ఫైలేరియా నిర్మూలించే మందులను పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై సమాజం నుండి బోధకాల వ్యాధిని నిర్మూలించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు మధుకర్, మనోహర్ రెడ్డి, ఆరోగ్య కేంద్ర విస్తీర్ణ అధికారి శ్రీనివాస్, శోభ భాగ్యలక్ష్మి, శ్రీలక్ష్మి వన కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రేషం చౌరస్తా వద్ద ట్రాఫిక్ జాం...

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు
- సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసినా
- ప్రారంభం చేయకపోవడంతో తప్పని అవస్థలు




**పటాన్ చెరు, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** పటాన్ చెరు నుండి దౌల్తాబాద్, నర్సాపూర్ వెళ్లే మార్గం లో ఓ ఆర్ ఆర్ బ్రిడ్జ్ దాటగానే వచ్చే సర్వీస్ రోడ్డు లో ప్రతి రోజు సాయంత్రం 4 నుండి 6 మధ్య ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. ఇదే ప్రాంతం లో ఓ పెద్ద వైన్స్ షాప్ కూడా ఉంది. ఆఫీస్ ల నుండి ఇంటికి వెళ్లే వారు ఇదే మార్గం ఎంచుకుంటున్నారు. ఫలితం గా ప్రతి రోజు ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. కొన్ని రోజులు ఒకరిద్దరు పోలీస్ ల ను ట్రాఫిక్ కంట్రోల్ కోసం ఉంచినా వారు రెగ్యులర్ గా ఉండడం లేదు. ట్రాఫిక్ కంట్రోల్ చేసేందుకు కొత్తగా సిగ్నల్ వ్యవస్థ ను ఏర్పాటు చేసినా అది ఇంకా అందుబాటులో కి రాలేదు. దాంతో ప్రతి రోజు గంట నుండి రెండు మూడు గంటల పాటు వాహనాలు ఎక్కడి వక్కడ నిలిచి పోయే దుస్థితి నెలకొంటోంది. ఇదే దారి ని బీరంగుడా, అమీన్ పూర్ వెళ్లేందుకు చాలా మంది వాహనాదారులు ఎంచుకుంటున్నారు. ఫలితం గా వాహనాల రద్దీ ఏర్పడి జాం లు జరుగుతున్నాయి. వెంటనే సిగ్నల్ వ్యవస్థ ను అందుబాటులోకి తీసుకు రావాలని పలువురు కోరుతున్నారు.

# సెల్ ఫోన్ పోగొట్టుకున్నారా..!

- సీఈఐఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేయండి
- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 259 మొబైల్స్ రికవరీ బాధితులకు అందజేత
- సీఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొబైల్ రికవరీ మేళలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సెల్ ఫోన్ బాదితులకు రికవరీ చేసిన ఫోన్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత వారం రోజుల క్రితం జిల్లా ఐటి, సైబర్ సెల్, ఎస్న్యాబ్ సిబ్బందితో స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించి, 259 సెల్ ఫోన్ లను మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేయడం జరిగందని జిల్లా ఎస్పీ వివరించారు. వాటిని ఈ రోజు మొబైల్ రికవరీ మేళ కార్యక్రమం ద్వారా బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని ఈ రోజుల్లో, మన యొక్క రహస్య సమాచారమైన బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్ లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన సైబర్ నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుంద న్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డి ఓ టి (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్) ను 17 మే 2023లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సిఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు, దొంగిలించిన ఫోన్లను, మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని, దొంగిలించబడిన ఫోన్ అని తెలియక, కొనుగోలు చేసిన అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారు అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, బెట్టింగ్ యాప్స్ మాటున సైబర్ నేరగాళ్లు పొంచి ఉన్నారని గుర్తించాలని, ఆన్లైన్ బెట్టింగ్ ఆడినా, ప్రమోట్ చేసినా, అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అని, కస్టమ్స్ అధికారినని, వీడియో కాల్స్ చేస్తే నమ్మరాదని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి అనవసర లింకు లను ఓపెన్ చేసి సైబర్ నెరగాళ్లు పన్నిన ఉచ్చులో పడకూడదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనట్లైతే వెంటనే 1930కు కాల్ చేసి గాని, సైబర్ క్రైమ్ (https://www.cybercrime.gov.in) పోర్టల్ లో గాని ఫిర్యాదు నమోదు చేయాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు.




ఈ స్పెషల్ టీమ్స్ ఇంచార్జ్ కిరణ్ కుమార్ ఇన్స్పెక్టర్, సైబర్ సెల్ టెక్నికల్ అసిస్టెంట్ రాజలింగం, రవి, స్నేహిత, భవానీ, హరి కృష్ణ, శ్రీహరి, ఇర్ఫాన్ అలీ, సుమ, మమత, హరీష్ ఇందిరా, జ్యోతి, సతీష్, దీపక్ తదితర ఐటి సెల్ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని సిబ్బంది ఎస్పీ అభినందించారు.

# కీచక టీచర్ ను కఠినంగా శిక్షించాలి

- సీపీఐ పార్టీ డిమాండ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (సిరి న్యూస్):** సంగారెడ్డి-అభం శుభం తెలియని చిన్నారుల పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఇంగ్లీష్ టీచర్ వినయ్ పై నిర్భయ చట్టం, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. అలాగే సెయింట్ ఆంటోనీ గుర్తింపును రద్దు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ముందు సెయింట్ ఆంటోనీ(శాంతి నగర్) యాజమాన్య దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి మం ఏ. రెహమాన్ మాట్లాడుతూ అభం శుభం తెలియని ఆరవ తరగతి చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఇంగ్లీష్ టీచర్ వినయ్ పై నిర్భయ చట్టం, పోక్సో ఆక్ట్ కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. గతంలో కూడా అదే విద్యాసంస్థలో శరీర విద్య బోధకుడు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డాడు. అయినప్పటికీ విద్యా సంస్థ యజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. దీన్ని పట్టించుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోకుండా వారు ఇచ్చే మ్యామ్యాలకు అలవాటు పడి తనిఖీలు చెయ్యకపోవడంతోనే వారి ఇష్టం వచ్చిన రీతిలో విద్యాసంస్థలు ప్రవర్తిస్తున్నాయి. లక్షల రూపాయలు ఫీజులు కట్టి వారిని నమ్మి విద్యార్థులను స్కూల్కు పంపిస్తే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఇలాంటి కీచక బోధకుల వల్ల మంచి టీచర్ల పై తల్లిదండ్రులు నమ్మకాన్ని కోల్పోతున్నారు. కావున టీచర్లపై తల్లిదండ్రులకు నమ్మకం కలగాలంటే కీచక టీచర్ పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకొని సెయింట్ ఆంటోని విద్యా సంస్థ శాంతినగర్ గుర్తింపును రద్దు చేయాలి. లేనిపక్షంలో డి ఈ ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ పార్టీగా హెచ్చరిస్తున్నాము. అన్నారు. ఈ కార్యక్రమంలో చింత గంగయ్య, బోయ పాండు, మహబూబ్, మున్నా, అసద్, శ్రీనివాస్, బాబు జగ్జీవన్ రామ్ సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి ఎల్.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

- 23వ వార్డు ఇన్‌చార్జి కోడూరి శరత్ చంద్ర



**సదాశివపేట.ఆగస్టు 5 (సిరి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి, టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రతిష్టాకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా సదాశివపేట పట్టణానికి ఇండ్లు రావడం జరిగింది. ఇందులో భాగంగా 23 వార్డ్ లో ఇందిరమ్మ ఇంటి మంజూరీ పత్రలను 23 వ వార్డు ఇంచార్జ్ కోడూర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందించి, ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా 23వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి కోడూరి శరత్ చంద్ర మాట్లాడుతూ 60 గజాల స్థలం ఉన్న ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించుకునే వారికి 5 లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. మాట తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. లబ్ధి పొందిన వారే కాకుండా, ఇతర ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల పేదలకు ఎంతో లబ్ధి జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ లు నాగరాజుగౌడ్ శంకర్ గౌడ్, గుండు రవి కాంగ్రెస్ నాయకులు శివ, మతిన్, అహ్మద్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.





# వైభవంగా ఎల్లమ్మ బోనాల పండుగ



**గుమ్మడిదల రూరల్, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** ఎల్లమ్మ తల్లి మా గ్రామాన్ని సల్లంగా చూడు అంటూ మంబాపూర్ గ్రామ ప్రజలు వేడుకున్నారు గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ ను తాజా మాజీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు సాయంత్రం సమయంలో గ్రామ సమీపంలోని చింతల నుండి డప్పు చప్పుల నడుమ పోతరాజు విన్యాసాలతో ఎడ్ల బండ్లను ఊరేగించారు అనంతరం మహిళలు భారీ సంఖ్యలో అమ్మవారికి మట్టి కుండలకు బొట్లు పెట్టి వేప కొమ్మలతో అలంకరించి బోనాన్ని పూజించారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోన మెత్తారు డప్పుల దరువుల మధ్య పోతురాజు విన్యాసాలు శివసత్తుల పూనా కాల మధ్య అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలో శ్రావణమాస బోనాలు



**సదాశివపేట. ఆగస్టు 5 (సిరి న్యూస్) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేటలో మంగళవారం నాడు శ్రావణమాస బోనాలు ఎల్లమ్మ దేవాలయమునకు కళాశాల నుంచి కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినిలు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ బంగ్లాభారతి మాట్లాడుతూ శ్రావణమాస సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించడం చాలా సంతోషంగా ఉన్నదని బోనం సమర్పించిన వెంటనే ఎక్కువ ఎండతో పాటు వర్షం వర్షించడం చాలా ఆనందదాయకంగా ఉన్నదని, రాబోయే కాలంలో కళాశాలకు మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిద్ధులు, శకుంతల, మురళీకృష్ణ, సర్వయ్య, సావిద్య, మంజుల, రాజిరెడ్డి, రాధా, రేఖ, నవ్య మొదలగు వారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐటీఐలో దరఖాస్తుల స్వీకరణ

**హత్నూర, ఆగస్టు 5 (సిరి న్యూస్) :** హత్నూర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో 2025-2026 అడ్మిషన్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తుల చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి మంగళవారం తెలిపారు. 06 ఆగస్టు 2025 నుండి 28 ఆగస్టు 2025 మధ్యాహ్నం 1 గంటలవరకు వరకు దరఖాస్తులకు ప్రభుత్వం అవకాశము కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు, ఒరిజినల్ సర్టిఫికెట్లను ఆన్లైన్ లో ఫొటోతో సహా స్కాన్ చేసి అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. సి ఒ పిఎ, వెల్డర్, ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానికల్, ఫిట్టర్, ఎటీసీ (అడ్వాన్స్ట్రైనింగ్ సెంటర్), డిజైనర్షీల్ బి, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, సీన్సీ మెషినినాట్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్‌రోబోటిక్స్, జజ్జల్-మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రొల్, ఎస్కంట్రోల్ కంట్రోల్ గేటో మేషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులు ఉన్నాయని ఈ అవకాశమును సద్వినియోయం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# చెక్కులు అందజేత



**సదాశివపేట. ఆగస్టు 5 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సదాశివపేట పట్టణానికి మండలానికి చెందిన మొత్తం 33 చెక్కులు రూ.8,78,000 రూపాయలు చెక్కులు అందజేయడం జరిగింది. లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ కౌన్సిలర్లు కలీం పటేల్, మొబిన్, మోహియోద్దీన్, పిచరాగడి శివ కుమార్,ఖాజా, మైనారిటీ పట్టణ అధ్యక్షులు కమిల్ అన్సర్, బరడి శివ, నాగుల విజయ్, మండల పార్టీ అధ్యక్షులు మరియు రత్నాకర్ రెడ్డి, మాధవరెడ్డి, కరుణాకర్ రెడ్డి , ఆత్మకూర్ సత్యనారాయణ యాదవ్ , సుదీర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, నరేష్ గౌడ్, యాదగౌడ్, యాదన్న , సలావుద్దీన్ మరియు లబ్ధిదారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి సాగు చేసినందుకు ఐదేళ్లు జైలు శిక్ష

**ఝరాసంగం ఆగస్టు 5 (సిరి న్యూస్) :** అక్రమంగా గంజాయి సాగు కేసులో నిందితురాలికి ఐదేళ్లు జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ సంగారెడ్డి జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె.జయంతి మంగళవారం తీర్పు వెల్లడించినట్లు జహీరాబాద్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఝరాసంగం మండల పరిధిలోని జూనేగావ్ (ఇస్లాంపూర్) గ్రామానికి చెందిన బోయిని సావిత్రమ్మ అనే మహిళ తన వ్యవసాయ పొలంలో 2020లో అక్రమంగా 175 గంజాయి మొక్కలను సాగు చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడింది. ఈ మేరకు ఎక్సైజ్ పోలీసులు ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి పీపీ టి. రాజేశ్వర్ తన వాదనలు బలంగా వినిపించడంతో, నేరం రుజువుకావడంతో నిందితురాలికి శిక్ష ఖరారు చేస్తూ అదనపు జడ్జి తీర్పు ఇచ్చారు. ఎవరైనా అక్రమంగా గంజాయి సాగు చేసిన, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఈ సందర్భంగా హెచ్చరించారు



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.